క్లుప్తంగా

ఫ్యాక్టరీ రద్దు ప్రజా పోరాటాల విజయం



డిచ్‌పల్లి: వికారాబాద్ జిల్లా లగచర్ల ఫార్మసిటిని, దిలావర్పూర్ ఇథనల్ ఫ్యాక్టరీ ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసుకోవడం ఒక మంచి పరిణామం. ఇది ప్రజా పోరాటాల విజయమని న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో పరిశ్రమల కోసం రైతుల నుంచి సేకరించిన భూమిని పరిశ్రమలకు ఉపయోగించకుండా వదిలివేశారు అట్టి భూమిని తిరిగి రైతులకు అప్పగించాలని కోరారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు నెలకొల్పి యావత్ ప్రజానికానికి పని కల్పించాలని డిమాండ్ చేశారు. వరికి బోనస్ ఇచ్చిన మాదిరిగానే మొక్కజొన్న, పెసలు, శనిగ పంటకు కూడా ఇవ్వాలన్నారు. నాయకులు దాసు, వేల్పూర్ భూమయ్య, సూర్య శివాజీ, జేబీ గంగాధర్ శివ కుమార్, పాల్గొన్నారు.

పద్మశాలీల అభివృద్ధికి కృషి



నిజామాబాద్ నాగారం: పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తానని, రాజకీయంగా ఎదిగేందుకు తన వంతు సహకారం అందజేస్తానని నుడా చైర్మన్ కేశ వేణు అన్నారు. నగరంలోని గాజుల్ పేట్ రాంమందిర్ 13వ తర్ఫ్ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం సంఘ భవనంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన హాజరై, మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గంతో సంఘం నగర అధ్యక్షుడు గుజ్జేటి వెంకట్ నర్సయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. నాయకుడు నరాల రత్నాకర్, యాదగిరి, పుల్లం హన్మాండ్లు, గుడ్ల భూమేశ్వర్, చింతల గంగాదాస్, రాజేశ్వరి, దాసరి గుండయ్య, శ్రీరాం శేఖర్ పాల్గొన్నారు.

4న సరస్వతీరాజ్ పురస్కారాల ప్రదానం



నిజామాబాద్ నాగారం : నగరంలోని నవ్య భారతి గ్లోబల్ స్కూల్ ఆవరణలో ఈనెల 4న హరిదా రచయితలసంఘం ఆరవ మహాసభలో సరస్వతీరాజ్ పురస్కారాలను అందజేయనున్నట్లు హరిదా రచయితల సంఘం ఉపాధ్యక్షుడు తిరుమల శ్రీనివాస్ ఆర్య తెలిపారు. నగరంలోని ఇందూరు యువత కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. పురస్కారాల ప్రదానంతోపాటు రాష్ట్రస్థాయి కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. దారం గంగాధర్, పంచరెడ్డి లక్ష్మణ్, డాక్టర్ మద్దుకూరి సాయిబాబు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చకుండా విజయోత్సవాలా?



నిజామాబాద్ సిటీ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చకుండా విజయోత్సవాలు నిర్వహించడాన్ని బీజేపీ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ న్యాలం రాజు ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాపాలన పేరుతో ప్రజల నుంచి అప్లికేషన్లు తీసుకొని వాటిని నెరవేర్చకుండా విజయోత్సవాలు ఎలా జరుపుకుంటారని ప్రశ్నించారు. ఏడాదిలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో ఏడాదినుంచి అభివృద్ధి కుంటుపడిందన్నారు. సంబరాలు ఆపి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

రైతులకు పండుగే

నిజామాబాద్ సిటీ: సంక్రాంతి పండుగలోపు రైతులకు రైతుబంధు, రైతుభరోసా ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ నగర అధ్యక్షుడు సుభాష్ జాదవ్ అన్నారు. దీంతో రైతులు పండుగ చేసుకుంటారని ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మే పరిస్థితి లేదన్నారు.

కిట్ల పంపిణీ



డిచ్‌పల్లి: మండలంలోని దేవనగర్ క్యాంప్, దేవపల్లి క్యాంప్ గ్రామస్తులకు ఆదివారం ఎన్టీపీసీ సహకారంతో లెప్రా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వాహకులు రమేష్ కిట్లు పంపిణీ చేశారు. సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలు ప్రారంభం

నగరంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టిన మున్సిపల్ కార్మికులు



వినాయక్‌నగర్‌లో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

నిజామాబాద్ సిటీ: నగర మున్సిపల్ పరిధిలో ఆదివారం ప్రజాపాలన విజయోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా నగరంలో మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. అంతకుముందు పారిశుధ్య కార్మికులకు అధికారులు ఆప్రాన్‌లు అందజేశారు. అనంతరం విజయోత్సవాల ఫ్లెక్సీతో ర్యాలీ నిర్వహించారు. నగరంలోని పలు డివిజన్‌లలో ప్రత్యేక పారిశుధ్య బృందం పారిశుధ్య పనులు నిర్వహించారు. రోడ్లు శుభ్రం చేయడం, డ్రెయినేజీల్లో వ్యర్థాలు తొలగించడం, పిచ్చిమొక్కలు తొలగించడం వంటి పనులు చేశారు. పనులను సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్ పరిశీలించారు. అలాగే నగరంలోని ప్రభుత్వ కార్యాలయాలు, బల్దియా కార్యాలయం తదితర కార్యాలయాలను అధికారులు రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. అలాగే నగరంలోని 27 పార్కులను నేడు శుభ్రం చేయనున్నట్లు డీసీ రాజేంద్ర కుమార్ తెలిపారు.



రోడ్లను శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులు



గాయత్రినగర్‌లో..

ఆ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి

నిజామాబాద్‌అర్బన్: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పేరుతో మాలల సింహ గర్జన సభను నిర్వహించిన ఎమ్మెల్యేలు నాగరాజు, వెంకటస్వామి, మల్లురవిలను కాంగ్రెస్ పార్టీ వెంటనే సస్పెండ్ చేయాలని మాదిగ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. వారు కేవలం రాజకీయ భవిష్యత్ కోసమే సభను నిర్వహించారని ఆరోపించారు. ఈమేరకు ఆదివారం నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఎమ్మెల్యేల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు బరికుంట శ్రీనివాస్ మాట్లాడుతూ.. అంబేడ్కర్ సాధించిన 15శాతం రిజర్వేషన్లను 60 ఏళ్లుగా మాలలు ఏకపక్షంగా అనుభవించారని ఆరోపించారు. దళితుల్లో ఉన్న మాదిగ, మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్లు అందకుండా చేస్తున్నారని అన్నారు. ఈక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉండగా.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు స్వార్థం కోసం మాలలను రెచ్చగొడుతున్నారన్నారు. వెంటనే వీరిపై పార్టీ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ చేసి మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు శివ, రమేష్, ప్రకాష్, గంగాధర్ గైక్వాడ్, శంకర్, హరీష్, లత, సువర్ణ, సమత, శ్రీదేవి పాల్గొన్నారు.



నగరంలో ఎమ్మెల్యేల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాదిగ జేఏసీ నాయకులు

కానిస్టేబుల్ కిష్టయ్యకు ఘన నివాళి





ఇందల్వాయి మండలంలో నివాళులు అర్పిస్తున్న ముదిరాజ్‌లు.. ముదిరాజ్ జిల్లా మహాసభ ఆధ్వర్యంలో..

ఇందల్వాయి: తెలంగాణ ఉద్యమంలో అమరుడైన పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి ఆదివారం మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని లింగాపూర్ స్టేజ్ వద్ద ఉన్న కిష్టయ్య విగ్రహానికి మండలంలోని ముదిరాజ్ సంఘాల నాయకులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. నాయకులు ఇమ్మడి గోపి, ముచ్చె గోపాల్, దామ నర్సయ్య, శ్రీధర్, గంగ నర్సయ్య పాల్గొన్నారు.

నిజామాబాద్‌నాగారం: ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు మెతుకు శివ కుమార్, నాయకులు కిష్టయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బాలరాజ్, మచ్చ శ్రీనివాస్, రవిరాజ్, సంఘమేశ్వర్, రఘురాం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



జక్రాన్‌పల్లిలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధికారులు



మోపాల్‌లో..



నగరంలో..

జక్రాన్‌పల్లి/నిజామాబాద్‌అర్బన్/మోపాల్ : నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో విద్యార్థులకు ఆదివారం మండలస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మండల కేంద్రాల్లోని ఆయా పాఠశాలల్లో విద్యార్థులు 'తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన'పై వ్యాసాలు రాశారు. ఆయా మండలాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అధికారులు, ప్రజాప్రతినిధులు బహుమతులు అందజేశారు. ప్రతి మండలం నుంచి మొదటి ముగ్గురిని ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపనున్నట్లు అధికారులు తెలిపారు.

సమగ్ర విచారణ చేయాలి



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

నిజామాబాద్ అర్బన్: నగరంలో విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జన్నారపు రాజేశ్వర్, గౌతం కుమార్ డిమాండ్ చేశారు. నగరంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాకతీయ విద్యాసంస్థలో ఇటీవల జశ్వంత్‌రెడ్డి అనే తొమ్మిదో తరగతి విద్యార్థి మృతిచెందటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థి మృతికి కారణమైన స్కూల్ యాజమాన్యంపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు ప్రిన్స్, రవీందర్, అక్షయ్, రాకేశ్, వరుణ్ పాల్గొన్నారు.

హోన్నాజీపేట్‌లో వైద్య శిబిరం



ధర్పల్లి: మండలంలోని హోన్నాజీపేట్ గ్రామంలో ఆదివారం ప్రజ్వల్ రిహాబిలిటేషన్ అండ్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. వైద్యులు గోవింద్ మంద, శ్రీకాంత్, సతీష్ కదారి, నర్సయ్య తదితరులు ఉన్నారు.

ప్రమాదకరంగా మూలమలుపులు



మల్లారం గండి వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

నిజామాబాద్ రూరల్: నగరంలోని వర్ని రోడ్డు నుంచి రూరల్ మండలంలోని గాంధీనగర్, మల్కాపూర్ తండా, లింగితండా, కొత్తపేట వరకు ఉన్న రోడ్డు మార్గంలో మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి. రూరల్ మండలంలోని ఈ అడవీ ప్రాంతం నుంచి రోజువారిగా వేలాది వాహనాలు రాకపోకలు జరుగుతున్నాయి. ప్రమాదకర మూలమలుపులతోపాటు రోడ్డు ఇరుకుగా మారడంతో ప్రమాదాలు సైతం చోటుచేసుకుంటున్నాయి. ఈ మార్గంలో ఏప్రిల్‌లో డీసీఎం వ్యాన్ కల్వర్టును ఢీకొనడంతో ఇద్దరు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. గతనెలలో ఓ వ్యక్తి ముందు వాహనాన్ని దాటుతుండగా, ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో మృతి చెందాడు. ఇరుకు రోడ్డుతోపాటు మూలమలుపుల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే వర్ని రోడ్డు నుంచి కొత్తపేట రూరల్ పరిధిలో గల గ్రామాల వరకు దాదాపు పది నుంచి 12కుపైగా కల్వర్టులు ఉన్నాయి. కానీ కల్వర్టు ఉందని సూచిక బోర్డు లేక రాత్రివేళలో ప్రయాణికులు వాటిని ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి రోడ్డును విస్తరించి, ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, కల్వర్టులకు మరమ్మతులు చేపట్టి, సూచికబోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పీహెచ్‌సీలో సౌకర్యాలు కల్పించాలి



ముదక్‌పల్లి పీహెచ్‌సీలో మాట్లాడుతున్న నాయకులు

మోపాల్: ముదక్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి డిమాండ్‌చేశారు. ముదక్‌పల్లి పీహెచ్‌సీలో ఆదివారం వారు సర్వే నిర్వహించారు. రోగులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ ఆస్పత్రుల సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు మహేష్, మోహన్, మురళీ, నవీన్, ప్రసాద్, శ్రీను, అమూల్య, రజిత, లలిత పాల్గొన్నారు.

విధుల్లో చేరిన కానిస్టేబుళ్లు

మోపాల్: మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో కొత్తగా నలుగురు కానిస్టేబుళ్లు ఆదివారం విధుల్లో చేరారు. ఎస్‌హెచ్‌వో యాదగిరి గౌడ్ వద్ద వారు రిపోర్ట్ చేశారు. వారిలో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు. సిబ్బంది కొరతతో విధుల్లో తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్న పోలీసులకు కొత్త కానిస్టేబుళ్ల రాకతో కొంత ఉపశమనం కలగనుంది.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,500	వెండి(కిలో)	94,500
22 క్యారెట్స్	73,430		


– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	35	50	గాజరుగడ్డ	50	70
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	40
బీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	50
బీర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	40	60	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	50	70	చామగడ్డ	40	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	50	75
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	అమరన్(తెలుగు)-10.25 భైరతి రణగల్(తెలుగు)-1.30,7.35 రోటీ కపడా రొమాన్స్ - 4.30 10.30
స్క్రీన్-3	మోనా-02(ఇంగ్లీష్ 3డీ)-11.00, 7.35,10.30 ఇష్క్(తెలుగు)-1.30 రోటీ కపడా రొమాన్స్(తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అమరన్ (తెలుగు) - 12.00 , 7.00, 10.30 - భైరతి రణగల్(తెలుగు)-4.05
స్క్రీన్-2	మోనా-2(3డీ ఇంగ్లీష్)-11.00,1.25, 6.45, 9.10 కేశవ చంద్ర రమావత్(కేసీఆర్)-తెలుగు-3.50
స్క్రీన్-3	ఝూన్సీ ఐపీఎస్(తెలుగు)-10.25 ఫస్ట్ కేస్ ఆఫ్ ఉద్వేగం(తెలుగు)-1.45 భైరతి రణగల్(తెలుగు)-4.30 లక్కీ భాస్కర్(తెలుగు)-7.25 జీబ్రా(తెలుగు)- 10.40
స్క్రీన్-4	కేశవ చంద్ర రమావత్(కేసీఆర్)-(తెలుగు)-10.05 రోటీ కపడా రొమాన్స్ (తెలుగు)-1.00,7.15 ఉక్కు సత్యాగ్రహం(తెలుగు)-4.15 భైరతి రణగల్(తెలుగు)-10.30
లలితామహల్	భైరతి రణగల్(తెలుగు)
దేవి	జీబ్రా(తెలుగు)-11.15,6.15 మెకానిక్ రాకీ (తెలుగు)-2.15,9.15
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	ఇష్క్ (తెలుగు)

జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి



విద్యార్థులతో ఈగ సంజీవ్‌రెడ్డి

నిజామాబాద్ నాగారం: వచ్చే రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో క్రీడాకారులు విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈగ సంజీవ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మాధవనగర్ బీఎల్ఎన్ గార్డెన్‌లో అమెజాన్ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ఈగ సంజీవ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ అసోసియేషన్ ఒలింపిక్‌కి సంబంధించినందున ఇది పైచదువులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం శిక్షకుడు మనోజ్‌కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సింహగర్జనకు తరలిన మాలలు

హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన మాలల సింహ గర్జనకు మాలలు భారీగా తరలివెళ్లారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల నుంచి ప్రత్యేక వాహనాల్లో మాల సంఘాల నాయకులు, కులస్తులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. అంతకుముందు ఆయా మండలాలు, గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. – సాక్షి నెట్‌వర్క్



నిజామాబాద్ నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న మాల సంఘాల నాయకులు..



మంచిప్ప నుంచి..



ఇందల్వాయి టోల్‌ప్లాజా నుంచి..



సిరికొండ నుంచి..



జక్రాన్‌పల్లి నుంచి..



నగరంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు